నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
గురువారం
03 జూలై,2025

# సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన వైసీపీ ప్రజాప్రతినిధులు



**యర్రగొండపాలెం నవభూమి:** ఎంపీడీఓ హాజరు కాకపోవడంతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వైసీపీ ప్రజా ప్రతినిధులు బహిష్కరించారు.ఈ నెల 2వ తేదీన ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సమావేశానికి నాలుగు రోజుల ముందే ఎంపీడీవో బండారు శ్రీనివాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందజేసినప్పటికీ సమావేశానికి బుధవారం ఆయనే దుమ్మా కొట్టారు.సభ ప్రారంభానికి ముందు ఎంపీడీవో వస్తారని ఆశతో రెండు గంటల పాటు వేచి చూసిన ప్రజాప్రతినిధులు చివరకు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు.గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన 12 తీర్మానాలు ఇప్పటివరకు అమలుకాకపోవడంపైనా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీడీవో అధికారి అలసత్వం వహించడం ప్రతిపక్ష పార్టీకే చెందిన ఎంపీపీగా ఉన్నందునే అధికార సహకారం లేదంటూ ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు,ఇతర ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని బహిష్కరించి,ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీపీం కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా సమాచారం ఇచ్చి సభ్యులు సమయానికి హాజరవుతుంటే అధికారులు గైర్హాజరవడం బాధాకరం అన్నారు.గత సమావేశంలో అమోదించిన తీర్మానాలు కూడా అమలు చేయకపోవడ అసంతృప్తికి దారి తీసింది.అధికారులు ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. అధికారులు రాజకీయ పక్షపాతం తగినంతగా చూపుతున్నారని విమర్శించారు.ఈ అంశాన్ని త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.సమావేశ బహిష్కరణ కార్యక్రమంలో జడ్పీటీసీ చేదూరి విజయ బాస్కర్,వైస్ ఎంపీపీ మందుల అది శేషు నాయుడు,కో-ఆప్షన్ సభ్యుడు సాదిక్,వైసీపీకి చెందిన సర్పంచులు రామావత్ అరుణాబాయి,కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు ఫజుల్,ఇతర వైసీపీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ యువనేత తోట అశోక్



**దెందులూరు జులై 2 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని గాలాయగూడెం వైసీపీ యువనేత తోట అశోక్ ఆ దేవుడిని కోరుకున్నారు.మండలంలోని గాలాయగూడెం ఆంజనేయస్వామి వారి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాలాయగూడెం గ్రామంలోని రైతులు అన్ని రకాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఆంజనేయ స్వామికి అభిషేకాలు పూజలను వైసీపీ యువనేత తోట అశోక్ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆంజనేయస్వామి దర్శించుకున్నారు

## వైసీపీ అధినేత వైఎస్ జగన్ కలిసిన దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు



**దెందులూరు జులై 2 నవభూమి** టిడిపి మహాకూటమి అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయలేక వైసీపీ నాయకులు కార్యకర్తలపై ఇబ్బందులకు గురి చేస్తూ ముందుకు వెళుతుందని వైసీపీ నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన రాష్ట్ర యువజన విభాగం సమావేశం లో భాగం గా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని దెందులూరు మండలంలో మూడోసారి దెందులూరు మండల వైసీపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామిరెడ్డి నాని బాబు జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ ముఖ్యమంత్రి చేసే వరకు ప్రజల మధ్యన నిరంతరం శాంతియుతంగా ప్రతిపక్షంగా పోరాటం చేస్తామని జగనన్నకు కామిరెడ్డి నాని తెలిపారు

## మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబును కలిసిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి



**దెందులూరు జులై 2 నవభూమి:** ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబును దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు నియోజవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ లు ఏలూరు మాజీ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కోటగిరి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బొకేనా అందజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏలూరు జిల్లాలో ఏలూరు దెందులూరు నియోజకవర్గం తో పాటు అన్ని ప్రాంతాల్లో మరింత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యమని ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు తో కలిసి దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, మావుళ్ళపల్లి జయప్రకాష్ అన్నారు.

## తహసిల్దారును సన్మానించిన టిడిపి నాయకులు

**పెద్దపంజాణి, జూలై 2 నవభూమి:** తాసిల్దార్ హనుమంతును మండలం లోని టిడిపి నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఐ టి డి పి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం (మణి) ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కలిసి తాసిల్దార్ ను దుశ్యాలవులతో సన్మానించి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అలాగే మండలంలో రెవిన్యూ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిట్టపల్లి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు , టిడిపి నాయకులు బాలాజీ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.(పి పి జె 1 తాసిల్దార్ ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు)



# డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ






**దెందులూరు జులై 2 నవభూమి** డెంగ్యూ జ్వరాలు మానవాళికి పెనుముప్పుగా పరిణ మించాయని డెంగు అంతం మనతోనే ప్రారంభము అవ్వాలని తీవ్రమైన జ్వరము తీవ్రమైన కండరాల నొప్పులు డెంగ్యూ జ్వరం కావచ్చును ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్. మాలిని సూచించారు "జాతీయ డుంగు వ్యతిరేక మాసో త్సవ " కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ డెంగ్యూ దోమ, మలేరియా దోమ మంచినీటి నిలువ ప్రాంతాల్లో ఎక్కువగా పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి కడిగి మూతలు పెట్టుకోవాలని తీవ్రమైన జ్వరము తీవ్రమని కండరాన్ని నొప్పులు ఉంటే సంబంధిత వైద్యులను సంప్రదించాలని డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని సూచించారు అనంతరం జిల్లా మలేరియా అధికారి పిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వ ప్రాంతాలను " చెక్" చేసుకోవాలని, నీటి నిల్వ ప్రాంతాలను "క్లీన్ " చేసుకోవాలని క్లీన్ చేసుకున్న వస్తువులపై" కవర్" చేయాలని మూడు నాలుగు రోజులకు ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలను తొట్టెలు, డ్రమ్ములు, ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీన్ చేసుకుని మూతలు పెట్టాలని నీటి నిల్వ ప్రాంతాలపై ఎబిట్ ద్రావణాన్ని పిచికారి చేయించాలని డెంగ్యూ జ్వరానికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కార్యకర్తను, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని డెంగ్యూ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తారని డెంగ్యూ నిర్ధారణ మ్యాక్ ఎలీషు ద్వారా పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారించాలని పరీక్షలు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలోనూ నూజివీడు ఏరియా ఆసుపత్రిలోనూ లభ్యమతాయని చూసించారు అనంతరం ప్రతిజ్ఞ చేసి మానవహారం చేసి పాత బస్టాండ్ వరకు " డెంగ్యూ అంతం - మనతోనే ", దోమల నిర్మూలన మనందరి బాధ్యత ", ఫ్రైడే డ్రైడ్" దోమ పుట్ట రాదు దోమ కుట్ట రాదు ", చిన్న కాటు పెద్ద ముప్పు " వేపాకు పొగ దోమలకు సెగ ", దోమతెరలు వాడదాం- దోమ కాటు నుండి రక్షించుకుందాం మొదలు నినాదాలుతో ర్యాలీ నిర్వహించారు అనంతరం జిల్లా స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శోభ, పరిపాలన అధికారి డాక్టర్ గంగాభవాని, అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, పందిరి శ్రీనివాసరావు ల్యాబ్ టెక్నీషియన్స్, ఆఫీస్ సిబ్బంది మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

- పాల్గొన్న ఎంపీ మహేష్ యాదవ్ ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరుజూన్ 2 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతుందని అందులో రెండో ఆలోచన లేదని అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం కూటమీ ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ యాదవ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంలో గల గోపన్నపాలెం శివారు లక్ష్మీపురం మార్కెట్ యార్డ్ లో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్యక్షతన జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నాయకులు కార్యకర్తల మధ్య విజయవంతంగా జరిగింది. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎలా నిర్వహించాలి, మై టిడిపి యాప్ లో ఎలా నమోదు చేయాలి అనే విషయంపై చింతమనేని ప్రభాకర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఛార్జ్ లు బొడ్డేటి మోహన్ బాబు ,గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, పెనుబోయిన మహేష్ యాదవ్, ఏనుగు రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సభలో శిక్షణ ఇవ్వడానికి చింతమనేని ప్రభాకర్ తో పాటు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే గంటా మురళి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, మండల పార్టీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, తాత సత్యనారాయణ బొప్పన సుధా, ఈడుపుగంటి అనిల్, కొనకళ్ళ శివమణి గౌడ్ , నేక్కలపూడి సురేష, నాలుగు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి పథకాలపై నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు చింతమనేని ప్రభాకర్ వివరించారు. ఇంతటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్దాల దయానందరాజు, పుసులూరి ప్రసాదు, బాలిన కుమారి, వైవాక సత్యనారాయణ రాజా, అల్లు జ్యోతి, మార్కెట్ కమిటి కార్యదర్శి సూపర్వైజర్ సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సుపరిపాలనపై తొలి అడుగు ఇంటింటి ప్రచారం

## ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

- పెరుగు గూడెం గ్రామానికి సిమెంట్ రోడ్డు మంజూరు చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని
- పెరుగుగూడెం చల్ల చింతలపూడిలో సుపరిపాలపై తొలి అడుగు ప్రారంభం



**దెందులూరు జులై 2 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే అర్హత ఉండి పథకాలు ఎవరికైనా అందకపోతే వాటిని టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి సభ్యులు అర్హులకు అన్ని పథకాలు అందేలా చూస్తూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా సుపరిపాలన వైపు అడుగులు వేయాలని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు నియోజకవర్గం స్థాయిలో దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామంలో సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య , మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అందించిన పథకాలను వివరిస్తూనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ చింతమనేని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో సిమెంట్ కావాలని కోరడంతో సిమెంట్ రోడ్లు నిర్మాణానికి మంజురు చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్య.ఈ కార్యక్రమంలో కొప్పాక గిరిప్రసాద్, యలమర్తి గోపి, చల్లచింతలపూడి గ్రామం లో మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, మోదుగుమూడి రాంబాబు, మోదుమూడి వెంకటరాజు, యర్రం నాగరాజు,తుంపాటి ఆంజనేయులు, యుగంధర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ మహా లక్ష్మి అమ్మవారి పంచలోహ

# విగ్రహా సంప్రోక్షణ ఘనంగా నిర్వహణ



**బాపట్ల, జూలై 2 నవభూమి:** బాపట్ల త్యాగరాయ నగర్లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ మహా లక్ష్మి అమ్మవారి పంచలోహ విగ్రహ సంప్రోక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యహవాచన, పంచగవ్యప్రసన, అగ్నిప్రతిష్టపన, శాంతిహోమం, మహాలక్ష్మి హోమం, పంచామృతాభిషేకం, జీవకలాన్యాసం, పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడ్డాయి.అత్యంత శ్రద్ధతో నిర్వహించిన లక్ష్మీకుబేర హోమం డాక్టర్ కపిల్ వాయి రామశాస్త్రి సోమయాజులు వారి శిష్య బృంద ఆధ్వర్యంలో వైదికంగా సాగింది. కార్యక్రమంలో శ్రీ పీవీఎం ప్రసాద్ %-% ఉదయలక్ష్మి దంపతులు, సంపత్ కుమార్ %-% విజయలక్ష్మి దంపతులు, దేవస్థాన ధర్మకర్త శ్రీమాన్ సుబ్రహ్మణ్య %-% సీతామహాలక్ష్మి దంపతులు, సెక్రటరీ శ్రీ సి. పోకుల వెంకటేశ్వరరావు కుమారుల దంపతులు, శ్రీనివాస సేవాసమితి కమిటీ సభ్యులు, మరియు అనేక మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పంచలోహ విగ్రహాన్ని దానం చేసినవారు శ్రీ శనివారపు సుబ్రహ్మణ్య శాస్త్రి మరియు వరలక్ష్మీ దంపతులు. వారి ఈ దేవదారుణ సేవా అందరి ప్రశంసలను అందుకుంది.

## 4న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**దెందులూరు జులై 2 నవభూమ** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల జూలై 4 వ తేదీ ఉదయం 9 గంటకు లివట్లూరులి లో గల లిశ్రీ కన్వెన్షన్ సెంటర్లి లో దూలం నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఏలూరు జిల్లా పార్టీ , దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యం లో దెందులూరు నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడును.ఈ సమావేశం లో లిబాబు షూరిటీ మోసం గ్యారెంటీలి అనే కార్యక్రమ నీ ప్రారంభించడం జరుగుతుందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత, ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ లిబొత్స సత్యనారాయణలి ,మాజీ మంత్రివర్యులు, లికారుమూరి నాగేశ్వరరావు,పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కారుమూరి సునీల్ కుమార్లి మాజీ పార్లమెంట్ సభ్యులు లికోటగిరి శ్రీధర్ మరియు నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొంటారని కావున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం నీ విజయవంతం చేయాలని కోరుతున్నానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు తెలిపారు

## నేటి తరానికి ఆదర్శ గురువుగా టీవీ కోటేశ్వరరావు

### చల్ల చింతలపూడి సాంస్లో ఉన్నత పాఠశాలకు పది వేల రూపాయల సహాయం



**దెందులూరు జులై 2 నవభూమి:** సొంత కన్న తల్లిదండ్రులకే రూపాయి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ఈ రోజుల్లో సైతం ధనవంతుడు కాకపోయినా సేవాగుణంలో విద్య వ్యాప్తికి పేదవారు సైతం చదువుకోవాలి ప్రభుత్వ పాఠశాల బలోపేతం కావాలని ఏకైక సంకల్పంతో ఆ ఉపాధ్యాయుడు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకెళ్తే దెందులూరు మండలం చల్ల చింతలపూడి సంస్కృత పాఠశాల 1985 90 మధ్యలో హిందీ పండిట్ గా టీవీ కోటేశ్వరరావు పనిచేసి ప్రస్తుతం రిటైర్డ్ హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. తాను చదివి చెప్పిన హై స్కూల్ ఏ విధంగా ఉందో చూసేందుకు 45 సంవత్సరాల తర్వాత హై స్కూల్ కి వచ్చి చూసి విద్యార్థుల అభివృద్ధికి రూ 10 వేల రూపాయలను హెచ్ఎం మల్లేశ్వరికి అందజేశారు. దాంతోపాటు తాను చెప్పిన చల్ల చింతలపూడి హై స్కూల్ ఉన్న చల్ల చింతలపూడి గ్రామ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాన్ని పంచాయతీకి రిటైర్డ్ హిందీ పండిట్ టీ వీ కోటేశ్వరరావు విరాళం అందజేశారు. తాను కోటేశ్వరుని కాకపోయినా రిటైర్మెంట్ ద్వారా వచ్చిన డబ్బును విద్యావ్యాప్తికి పేదలకు విద్య అందించేందుకు సహాయం చేస్తున్నానని కోటేశ్వరావు మీడియాకి తెలిపారు. దీంతో కోటేశ్వరావు దాచుకున్న డబ్బును సైతం ప్రతి సంవత్సరం 14 హైస్కూల్ లకు ఒక్కొక్క హైస్కూల్ కు పదివేల రూపాయలు చొప్పున అందిస్తూ గ్రామాభివృద్ధికి లక్ష రూపాయలు అందించడంతో నేటి యువతకు విద్యార్థులకు అందరికీ రిటైర్డ్ ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు ఆదర్శ గురువుగా నిలిచారు ఈ సందర్భంగా పలువురు ఆదర్శ గురువుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

### ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి.ఎరిక్షన్ బాబు

**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లలచెరువు పట్టణంలో సుపరిపాలనకు తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు. మరియు పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి . పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకెలుతుందని, ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గంలోనే 125 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





## మహిళా సర్పంచ్‌ల 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో వి శైలేంద్ర



**నెల్లూరు,జూలై 2,(నవభూమి):** గ్రామీణాభివృద్ధి దిశగా "మార్పు" పై నెల్లూరు డివిజన్ నందు గల మహిళా సర్పంచులకు డివిజినల్ స్థాయిలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉన్నాయా చూడు నెల్లూరు రూరల్ ఎంపీడీవో వి శైలేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాలలో ప్రభుత్వంలోనూ పాలనలోనూ భాగస్వామ్యం కావాలని,ప్రభుత్వాలు ఆశిస్తున్నాయని,విద్యా ఆర్థిక సామాజిక ప్రత్యేకంగా రాజకీయ రంగంలో మహిళలు కీలకంగా పాత్ర పోషించాలని ఉద్దేశంతో 33 శాతం నుంచి 50 శాతం రిజర్వేషన్లు పెంచడం జరుగుతుందన్నారు. అన్ని రంగాలలో స్త్రీలు పురుషులకు సమానంగా సమాజంలో రాణించాలని ఉద్దేశంతో శిక్షణను ఏర్పాటు చేసి చైతన్యం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా కాలానుగుణంగా చట్టాలు స్త్రీలకు అనుకూలంగా మార్పు చేయటం వలన అన్ని రంగాలలో ఇప్పుడిప్పుడే స్త్రీలు రాణిస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకమైన పదవి సర్పంచి కాబట్టి సర్పంచులు ఈ శిక్షణ ద్వారా చైతన్యమై గ్రామాభివృద్ధితో పాటు నాయకత్వం పరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లుగా డి పి ర్ సి బ్రహ్మయ్య,సుల్తాన్ అజీజ్,శ్రీవిద్య, జిలాని బేగ్ , %ఋవీ% శివ గారు పాల్గొన్నారు.

## దళిత నేత స్వర్గీయ జిజ్జువరపు జయరాజు 5వ వర్ధంతి



**దెందులూరు జులై 2 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దళితుల అభివృద్ధి సంఖ్య మానికి నిరంతరం పోరాటం చేసిన యోధుడు స్వర్గీయ జిజ్జివరపు జయరాజు సేవలు ప్రజలు ఎప్పటి మరిచి పోలేదని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజువరపు ప్రకాష్ అన్నారు. బుధవారం ఏలూరు జిల్లా లో సందర్భంగా దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో ఘన నివాళి అర్పించిన దళిత సేనవ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చీలి మోహనరావు నల్లజర్ల మండల దళిత సేన అధ్యక్షులు దొండపాటి సువర్ణ రాజు పెంటపాడు మండల దళిత సేన అధ్యక్షులు శ్రీనివాసరావు నాయకులు ఘన నివాళి అర్పించారు

## కరేడు భూముల కేటాయింపు రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్: బిఆర్ గౌస్



**ఒంగోలు, జూలై 2 (నవభూమి)** ఉలవపాడు మండలం కరేడు ప్రాంతంలోని పంటపొలాలను సోలార్ ప్రాజెక్టు కోసం కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ విమర్శించారు. షిర్డీ అనుబంధ సంస్థ ఇండీ సోలార్ కు 8350 ఎకరాల పచ్చని పంటపొలాలను కేటాయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ "సాధారణంగా ఇటువంటి ప్రాజెక్టులు పనికిరాని భూముల్లో ఏర్పాటు చేస్తారు. కానీ రైతుల జీవనాధారమైన పచ్చని పొలాలను, మామిడి తోటల భూములను ఎంచుకోవడం ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానానికి నిదర్శనం. ఇది రైతులపై కక్ష సాధింపు చర్య," అని మండిపడ్డారు. అలాగే శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కరేడు గ్రామ రైతులపై పోలీసులు అమానుషంగా వ్యవహరించడం ఆందోళనకరమని అన్నారు. రైతుల మనోభావాలు అర్థం చేసుకోకుండా పోలీసుల దౌర్జన్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ ప్రాజెక్టును వెంటనే పునఃపరిశీలించి, కేటాయించిన భూముల కేటాయింపును రద్దు చేయాలని గౌస్ డిమాండ్ చేశారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని, అవసరమైతే పోరాటానికి సిద్ధమని గౌస్ తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన మాడుగుల నాయకులు

**మాడుగుల జులై 3 నవభూమి :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ , రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కు మాడుగుల బీజేపీ నాయకులు మంగళవారం విజయవాడ లో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. విశాఖ జిల్లా ఇన్చార్జి పుట్టా గంగయ్య ఆధ్వర్యం లో రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల సంతోషి సుబ్బలక్ష్మి , మండల పార్టీ అధ్యక్షుడు మెల్లిపాక స్వామి తో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తి నియోజవర్గంలో రూ.477 కోట్లతో అభివృద్ధి

- ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర
- ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన 80 శాతం హామీలను అమలు చేశాం
- ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం పాలన
- మిగతా హామీలను దశలవారీగా అమలు చేసి తీరుతాం

**అనంతపురం జూలై03 నవభూమి:** పుట్టపర్తి నియోజకవర్గంలో 477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అమడ గూరు మండలం కసముద్రం పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ఇంటింటికి కార్యక్రమంలో మాట్లాడారు. సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కసముద్రం గ్రామస్తులు డప్పులు వాయిద్యాలు వాయిస్తూ పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు . కసముద్రం పంచాయతీలోని కసముద్రం ,కంచన గారి పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేరుగా ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో అమలు చేసిన ,పేదలకు రూ.4వేలకు పెన్షన్ల పెంపు కార్యక్రమంతో శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం లో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ , ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో రూ.15000 మంజూరు చేశామన్నారు. అతి త్వరలో రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం కింద తొలివిడతగా రూ.7000 మంజూరుకు చర్యలు ,ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందని వెల్లడించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని ప్రజల వద్దకు వెళ్లి సగర్వంగా చెబుదామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మిగతా వాటిని దశలవారీగా నెరవేరుస్తామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారికి సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటి లబ్ధిదారులను ఈ కార్యక్రమంలో గుర్తించి వారికి ఎందుకు ఈ పథకాలు అందలేదో నేరుగా లబ్ధిదారులకు వెల్లడిస్తామని తెలిపారు. ఇదే మా మంచి ప్రభుత్వమని ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి తెలియజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



నియోజకవర్గంలో ఇంకా ఒకరో ఇద్దరో కొన్ని సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులను ఈ ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో గుర్తించి అలాంటి అర్హులైన పేదలకు తప్పనిసరిగా వాటిని అమలు చేసి తీరుతామని తెలిపారు. ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లను హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో నింపి సస్యశ్యామలం చేపట్టి ఈ ప్రాంతాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. అంతేకాకుండా అమడ గూరు ,ఓడి చెరువు ,నల్లమాడ ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒకచోట ఉపాధి పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఇప్పటికే మాట్లాడామని కొన్ని కంపెనీలు కూడా ముందుకు వస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కసముద్రం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లినప్పుడు చిన్నకోట్ల చంద్ర భార్య సుజాత మృతి చెందడంతో ఆమె పిల్లలకు తల్లికి వందనం కింద డబ్బులు రాలేదని అవ్వ సుబ్బమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం ఈ సమస్యను పరిష్కరించి వారికి తల్లికి వందనం డబ్బులు జమ అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కోరడంతో తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కంచన గారి పల్లి లో గుట్ల ఆంజనేయులుకు 4ఎకరాల 50 సెంట్లు భూమి ఉంటే రెవిన్యూ అధికారుల తప్పిదం వల్ల ఆయన 1బి అడంగల్ లో 520 ఎకరాలు ఉన్నట్లు చూపించడంతో రెవిన్యూ అధికారుల తప్పిదంతో ఆయన ఇద్దరు పిల్లలకు తల్లి వందనం కింద డబ్బులు జమ కాలేదని ఎమ్మెల్యే పల్లె



సింధూర దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వి రాజేంద్రప్రసాద్ కు 5 ఎకరాల 57 సెంట్లు ఉంటే 15 ఎకరాలు ఉన్నట్టు వన్ బి అడంగల్ లో చూపిస్తోందని అందువల్ల తల్లికి వందనం డబ్బులు జమ కాలేదని చెందిన వెంకటరమణ ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ సమస్యను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబాలకు తప్పకుండా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా చిన్నగానిపల్లి చెందిన బంట్రోతు ప్రేమ (6 )చిన్నారి తల్లి అపర్ణ ,తండ్రి రమణప్ప అనారోగ్యానికి గురై మృతి చెందారు. అనాధ అయిన ఆ చిన్నారి తాత నరసింహులు ,నానమ్మ నాగమ్మ వద్ద ఉంటుండగా ఇటీవల వారు కూడా మృతి చెందారు. ఆ చిన్నారి అనాది కావడంతో ఆమెకు ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ఏ స్కూల్లోనూ చేర్చుకోవడం లేదని ,కనీసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరం లేదని తాత సంజివప్ప ఎమ్మెల్యే పల్లె సింధూర దృష్టికి తీసుకొచ్చారు. ముందుగా ఆధార్ కార్డు మంజూరు అయ్యేలా చూడాలని అక్కడే ఉన్న రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆ చిన్నారికి ఎమ్మెల్యే కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారి ప్రేమ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నూతన పింఛన్ల, ఎన్టీఆర్ గృహాలు ,విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు పరికరాలు మంజూరు చేయాలని పలువురు ఎమ్మెల్యే ను కోరారు. తప్పకుండా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

### ప్రజలకు సంక్షేమం అందించడమే
## కూటమి ప్రభుత్వం లక్ష్యం:ఎమ్మెల్యే ఆనందరావు









**ఉప్పలగుప్తం-నవభూమి:** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామంలో ప్రారంభించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను సూచించిన గౌరవ శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆముడా చైర్మన్ అల్లాడి స్వామినాయుడు ,మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ , ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, . కొత్తపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లంకె శ్రీనివాస్, ఈదరపల్లి శ్రీనురాజు, కొర్లపాటి పెద్దిరాజు, సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు, చిక్కం పెద్దబ్బులు, అధికారి జయ వెంకటలక్ష్మి , పొలమూరి ధర్మపాల్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, మల్లాడి రమణ, గుత్తుల శ్రీనివాసరావు, పేయ్యల దుర్గారావు, రవణం మధు, చీకట్ల ఏసు, గుర్రాల బుజ్జి, నూకల రాజా, గుర్రాల దుర్గాప్రసాద్, దోనిపాటి అశోక్, నల్ల వెంకన్నబాబు, అర్ధనీ శ్రీనివాసరావు, గంధం శ్రీను, సీఐ ప్రశాంత్ కుమార్ ఎస్సై రాజేష్ ఆ వంచని సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## సుపరిపాలనలో ఏపీ ది కొత్త బెంచ్‌మార్క్

### 67 లక్షల విద్యార్థులకు తల్లికి వందనం
### 64 లక్షల మందికి భద్రతా పెన్షన్లు
### అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా

**అద్దంకి, జూలై 2 (నవభూమి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుపరిపాలనలో కొత్త బెంచ్‌మార్క్‌గా నిలుస్తోందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకిలోని బల్లికురవలో 'ఇంటింటికీ తెలుగు దేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం, చిరు వ్యాపారులకు 16 తోపుడు బళ్లులు, దివ్యాంగులకు 8 ట్రై స్కూటీలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.15,000 చొప్పున మంజూరయ్యిందని తెలిపారు. సామాజిక భద్రతా పెన్షన్లను 64 లక్షల మందికి వర్తింపజేస్తూ రూ.34,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళు పట్టిన పెన్షన్ పెంపు, ప్రస్తుతం నెలవారీ రూ.4,000గా పెంచడమే కాక, దివ్యాంగులకు రూ.10,000, మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 అందిస్తున్నట్టు వివరించారు. ఇక అభివృద్ధి పరంగా, అద్దంకి నియోజకవర్గంలో రూ.50 కోట్లతో రోడ్ల నిర్మాణం జరిగిందని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు లోకేష్ నేతృత్వంలో నూతన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రాయలసీమలో మౌలిక వసతులు కల్పించడంలో కూడా ముందున్నామని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని ప్రాధాన్యం ఇస్తూ తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం సహా, మిగిలిన హామీలను అమలు చేస్తామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి

**అనంతపురం జూలై 02 నవభూమి** ఉరవకొండలో వైసీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో.. పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఇటీవల నూతనంగా పార్టీ పదవులు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతల దిశానిర్దేశం చేశారు. అనంతపురం పార్లమెంట్ వైసీపీ అధ్యక్షులుఅనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గంలో సుమారు 2 వేల మందికి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయితో పాటు అనుబంధ సంఘాల్లో పదవులు వచ్చాయి. అందరికీ అభినందనలు. మీ అందరిపై గురుతర బాధ్యత ఉంది. జిల్లా అధ్యక్షుడో.. నియోజకవర్గ సమన్వయకర్తో కాదు.. మీరు చిత్తశుద్ధితో అందరినీ కలుపుకుని ముందుకెళ్లాలి. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రజల పక్షాన పోరాటం చేయాలి. మోసం చేయడమే చంద్రబాబు నైజం. చివరకు తనకు ఓటు వేసిన వాళ్లను కూడా మోసం చేస్తున్నాడు. లి ఎన్నికలకు ముందు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల కంటే ఎక్కువ అందిస్తామన్నారు. కానీ నేడు ఉన్న పథకాలను కూడా తీసేశారు. వైసీపీ హయాంలో అమ్మ ఒడి అమలు చేశాం. ఈ పథకానికి తల్లికి వందనం అని పేరు మార్చుకున్నారు. తొలి ఏడాది పథకం అమలు చేయలేదు. ఇప్పుడు ఇస్తున్నా ఇంకా 10 లక్షల మంది అర్హులకు ఆర్థికసాయం అందేలుద. ఉరవకొండ నియోజకవర్గంలోనే సుమారు 2 వేల మందికి తల్లికి వందనం అందలేదు. మాటలతో కాలం వెళ్లదీయడంతో చంద్రబాబును మించిన వారు లేరు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 40 శాతం మంది ఓటు వేశారు. మనకు ఎన్ని సీట్లు వచ్చాయన్నది ముఖ్యం కాదు.. ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన బాధ్యత ఉంది. అక్రమ కేసులు, అరెస్టులకు ఎవరూ భయపడొద్దు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకునే వారు కరువయ్యారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందడం లేదు. ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.. లేనిపక్షంలో రూ.3 వేల నిరుద్యోగ భృతి అన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికీ భృతి ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని మోసం చేశారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూచంద్రబాబు మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. 12వ తేదీ తర్వాత గ్రామ, గ్రామానికి.. ఇంటింటికీ వెళ్లాలి. వైఎస్ఆర్‌సీపీ పోరాటం వల్లనే ప్రభుత్వం తల్లికి వందనం అందించింది. జగన్ పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాం. ఈ రోజు టీడీపీ నాయకుల ఇళ్ల వద్దకు కూడా వెళ్దాం. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు అవుతున్నాయా? లేదా? అని అడుగుదాం. అనంతపురం జిల్లా పోరాటాలకు పుట్టినిల్లు అనే విషయాన్ని అందరూ గుర్తించుకోండి. రానున్న నాలుగేళ్లు ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు మేనిఫెస్టోను వివరిస్తూ.. చేసిన మోసాన్ని వివరిద్దాం. రానున్న ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుదాం. వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవ వల్లే రాయలసీమకు కృష్ణా జలాలు వచ్చాయి. చంద్రబాబు 1996లో 40 టీఎంసీలకు హంద్రీనీవాకు భూమిపూజ చేశారు. ఆ తర్వాత 5 టీఎంసీలకు కుదించిన ఘనుడు






చంద్రబాబే. వైఎస్ జగన్ సీఎం అయ్యాక హంద్రీనీవా సామర్థ్యంను 6300 క్యూసెక్కులకు పెంచారు. కానీ చంద్రబాబు వచ్చాక 3850 క్యూసెక్కులకే పరిమితం చేశారు. రాయలసీమను అభివృద్ధి చేయకుండా రాజధాని పేరుతో లక్ష ఎకరాలు తీసుకుని కాలం వెళ్లదీస్తున్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే వైఎస్ఆర్ చొరవ వల్లే.. ఇంకా ఎక్కువ నీరు తెచ్చుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలి. మనలో అభిప్రాయ భేదాలు ఉంటే పక్కన పెట్టండి. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. ఎవరూ భయపడొద్దు. మేమంతా అండగా ఉంటాం. ఏ పోలీస్ అయినా అక్రమంగా అరెస్ట్ చేస్తే పోలీసులపైనే కేసులు పెడతాం. చట్టం అనేది అందరికీ ఒకటే.. తప్పు చేస్తే పోలీసులను కూడా కోర్టుకీడుస్తాం.

# వక్ బోర్డు పోస్టర్లను విడుదల చేసిన యూజేఏసీ సభ్యులు

అనంతపురం జూలై 02 నవభూమి యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేసుకోవటం జరిగినది .. ఈ కార్యక్రమం లో యూజే ఎస్ ఏ సభ్యులు అందరూ కలిసి రానున్న కాలంలో వక్ఫ్ సవరణ యాక్ట్ కు సంబంధించి చేపట్టబోయే నిరసనల గూర్చి చర్చించటం జరిగింది ..వక్ఫ్ యాక్ట్ భారత దేశ సార్వభౌమత్వానికి దెబ్బ తీసే విధంగా ఉందని సభ్యులు అన్నారు .వచ్చే గురువారం 3వ తారీఖున యు జే ఏస్ ఏ సభ్యులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ గారిని ఈ విషయం పై కలిసి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించుకున్నారు ..ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తరుపున యావత్ భారత్ దేశమంతటా స్థానిక జె ఏ సీ లు కలెక్టర్ కు వినతి పత్రం అంద చేయాలని సర్క్యులర్ కు అనుగుణంగా గురువారం నాడు ముస్లిం మైనారిటీలు జేఏసీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయనున్నారు .. ఈ కార్యక్రమంలో యు జే ఏ సీ దాదా గాంధీ , సిపిఐ జాఫర్, వైసిపి నాయకులు నదీమ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

### క్షయపై ఆందోళన వద్దు..

### అవగాహన ముఖ్యమన్న ఎమ్మెల్యే




అనంతపురం జూలై02 నవభూమి జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా తన క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి నివారణ మరియు చికిత్సవిధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సందర్శకులు, అధికారులు, టీడీపీ నేతలతో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధిని నిర్మూలించాలంటే ముందుగా వ్యాధిగ్రస్థులను గుర్తించి సరైన వైద్యం చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందేలా చూడాలన్నారు. క్షయ వచ్చిందంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్థులకు ప్రతీ నెల కేంద్ర ప్రభుత్వం రూ.వెయ్యి సాయం చేస్తోందని.. ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార కిట్స్ పంపిణి చేసేందుకు నా వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారాం, రాష్ట్ర వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, నాయి బ్రాహ్మణ పెడరేషన్ డైరెక్టర్ కొండన్న, క్షయ వ్యాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్



అనంతపురం, జూలై 2 నవభూమి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ కలిశారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధుని ప్రతిమను అందజేశారు. సాకే చంద్రతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై నాయకులను జగన్ దిశానిర్దేశం చేశారు. పార్టీలో యువజన విభాగం ఎంతో కీలకమని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా యువజన విభాగాన్ని పటిష్టం చేయాలని, కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని జగన్ భరోసా ఇచ్చారు.

# కోతులు బాబోయ్ కోతులు

## కోతులను కట్టడి చేయాలని కోరిన గ్రామస్తులు



మాడుగుల జులై 3 నవభూమి : మండల కేంద్రం మాడుగుల తో పాటు, మేజర్ పంచాయతీ కేజే పురం కల్లాల వద్ద వానర సైన్యం ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయి.ప్రజల మధ్యలో సంచరిస్తూ ప్రజలను గాయల పాలు చేస్తూ , ప్రజలకు భయాందోళన కు గురి చేస్తున్నాయి.తాము పండించే పండ్ల తోటలను , అరటి తోటలను నాశనం చేస్తున్నాయని రైతులు అన్నారు. అలాగే వీటి బారిన పడి గాయాలపాలైన ఎందరో బాదితులు కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొడుతున్నట్లు వారు తెలిపారు.కోతుల వలన గాయాలపాలైన ఎందరో బాదితులు వైద్య సేవలు చేయించుకున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయి.కావున కోతుల పట్టుకుని , వాటి నుంచి ప్రజలను కాపాడాలని రైతులు కోరారు.

# క్షయ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ఒంగోలు నవభూమి: జిల్లాలో 60 ఏళ్ళకు పైబడిన వారందరూ క్షయ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవా లని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపుని చ్చారు. టీబీ ముక్తభారత్ అభియాన్‌లో భా గంగా మంగళవారం స్థానిక 49వ డివిజన్‌లో జరిగిన అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే దామచర్ల మాట్లాడుతూ 60 ఏళ్ళుపై బడి న ప్రజలు, షుగర్ ఉన్నవారు, పొగ, మద్యం తాగే వారు ఎక్కువగా క్షయ బారిన పడతార ని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం ఉచితంగా క్షయ నిర్ధారణ పరీక్షలను చేస్తున్నందున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లా డుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,12,817 మందికి వైద్యపరీక్షలు చేయగా 5432 మందిని అనుమానితులుగా గుర్తించామని, వారిలో 137 మందికి క్షయ నిర్ధారణ అయిందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు క్షయపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తె లిపారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసి, క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీవాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరూరా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల గద్దల చప్పుడు

- కలసపాడు మండలం ఎగువ రామపురం పంచాయితీ పరిధిలో కొత్త కోట , గంగాయపల్లె , రెడ్డి పల్లె రెవిన్యూ గ్రామాలలో
- సుమారు 100 కోట్ల విలువ చేసే దాదాపు 200 ఏకరాలు ప్రభుత్వలు , కొండ పోరంబోకు , వాగులు , వంక్కలు, కబ్జా కాండ
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మరో భారీ భూ కుంభకోణం



కాశినాయన జులై 02 (నవభూమి) గద్దొస్తుందని దొరక్కుండా చిన్నారులంతా దాక్కుంటారు. ఇలా జగనన్న అధికారంలోకి రాగానే ఆయన అనుచరులు ఊరు రా . . బూచోళ్ళగా మారి ఖాళీ జాగా , ప్రభుత్వ భూములు కనిపించిన పాగవేశారు. వారి కన్ను తమ భూములపై పడకూడదని ప్రజలు దేవుని ప్రార్థిస్తున్నారు. వారు ఎంత కోరుకున్న పూర్తిగా గద్దల మారిన వైఎస్ఆర్సిపి నేతలు నుంచి తప్పించుకోలేకపోతున్నారు, కనిపించిన ప్రభుత్వ , కొండ పోరంబోకు, వాగులు వంకలు సైతం తన్నుకు పోతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో బద్వేల్ నియోజవర్గంలోని కాశినాయన , బి కోడూరు , కలస పాడు , పోరుమామిళ్ళ , గోపవరం , బద్వేల్ మండలలోని ప్రభుత్వ భూములు , ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా భూ ఆక్రమణకు పాల్పడినారు. గతంలో నవ భూమి దినపత్రిక బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి , తమ్ముడు సత్య నారాయణ రెడ్డి అతని కుటుంబ సభ్యులు , ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి సొంత ఇలాకాలో అతని స్వగ్రామం అయిన వరికుంట్ల పంచాయితీలో పరిధిలో అతని అండ చూసుకొని అతని తమ్ముడు కాశినాయన , మండల జడ్పిటిసి సభ్యుడు సత్య నారాయణ రెడ్డి అతని పెదనాన్న కొడుకు పెద్ద సత్య నారాయణ రెడ్డి ఇద్దరు కలసి సుమారు 100 ఎకరాల కొండ పోరంబోకు , ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎలాటి భూ యాజమాన్య పత్రాలు లేకున్నా అక్కడ అరటి , మినుము , వివిధ రకాల పంటలు వేసుకొని చుట్టూ ముళ్ళ కంచ ఏర్పాటు చేసుకొని , జలసిరి పథకం కింద బినామీ పేర్ల మీద ఉచిత బోర్లను తమ భూములో వేసుకొని సాగుచేస్తున్నారు. ఈ విషయంపై గతంలో వివిధ పత్రికలో లో పలు మార్లు వచ్చిన జిల్లా స్థాయి అధికార్లు వచ్చి తూ తూ మంత్రంగా విచారణ చేసి వెళ్ళి పోతున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనర్హం . అదే ఏ అండ లేని బీదవాళ్ళు కొంత మేరకు ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగుచేస్తే అలాంటి వారిపై ఒంటి కాలు మీద వచ్చే రెవెన్యూ అధికారులు పలుకుబడి రాజకీయా అండదండలు ఉన్న ఏ ఒక్కరి పైన కూడా చర్యలు తీసుకోలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బుదవారం కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని , కొత్త కోట , రెడ్డి పల్లె , గంగాయపల్లె రెవెన్యూ గ్రామాలలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు అయినటువంటి ప్రస్తుతం కలసపాడు మండల అధ్యక్షులు భర్త , బోధన బోయిన నారాయణ అతను



రెడ్డి పల్లె గ్రామానికి చెందిన అతని కుటుంబ సభ్యులు అతని అనుచరుల పేర్లు, మీద సుమారు 100 కోట్ల విలువ చేసే 150ఎకరాలు , ఎగువ రామాపురం మాజీ సర్పంచ్ బోడెద్దుల , బాల అంకిరెడ్డి , కుటుంబ సభ్యుల పెర్ల మీద సుమారు 50 ఎకరాలకు పై గా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంట్లు గత ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని వందలాది ఎకరాలను పట్టాలు చేయించుకున్నారు. వందల ఎకరాలు బినామీ పేర్లతో పట్టాలు పొందిన వీరి పై రెవెన్యూ అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సమగ్ర విచారణ చేసి భూమి లేని నిరుపేదలకు భూములను ఇవ్వాలని వారు కూటమి నాయకులు అయిన బా వీర రెడ్డి , నాయబ్ రసూల్ , శ్రవణ్ ,తదితర కూటమి నాయకులు కోరారు. మండల డిప్యూటీ తహశీల్దారు మోహన్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. గత ఐదేళ్లలో జగన్ పాలనలో వైఎస్సార్ పార్టీ నాయకులు



, ప్రభుత్వ , ప్రవేట్ భూములను అన్యాంగా లాకున్నారు. మా భూములు కబ్జాకు గురయ్యాయని కాపాడండి అంటూ అటు రెవెన్యూ అధికారులు , ఇటు పోలీసులు అధికార్లు దృష్టికి తీసుకువెళ్లినా కూడా పట్టించుకోని నాధుడు లేడు ఎందుకంటే ఆ రెండు శాఖలు అప్పట్లో వైఎస్సార్ పార్టీ నేతల జేబు సంస్థ గా ఉండేది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక గత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు భూ కబ్జాలు అన్నింటిని బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామని కూటమి నాయకులు పేర్కొన్నారు

# జగన్ అంటే వినాశనం..

# చంద్రబాబు అంటే అభివృద్ధి

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే
- అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం.. దగ్గుపాటి





అనంతపురం జూలై 02 నవభూమి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ప్రారంభించారు. 39 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో ఉదయం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం 35వ డివిజన్ లో సుపరిపాలనతో లేడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పపి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. జగన్ అంటే వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించారని జగన్ రెడ్డి రాజకీయ కక్షతో మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్ళీ తెరిపించారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 4 వేల రూపాయలు చేశారన్నారు. అదే జగన్ రెడ్డికి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లపాటు సమయం పట్టిందన్నారు. ఈ ఏడాది కాలంలోనే తొమ్మిది లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చారని 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. రానున్న నాలుగేళ్లలో మొత్తం 25 లక్షలు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 5 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 39 వడివిజన్ ఇంచార్జ్ చేపల హరి, 35వ డివిజన్ ఇంచార్జ్ రాజారావు, మాజీ ఎంపీ సైపుల్లా, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళి, రాయల్ మురళి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి సరుపూటి రమణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, సరళ, సరోజమ్మ, పావురాల శేఖర్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు,టిడిపి నాయకులు సింగవరం రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, నారాయణస్వామి యాదవ్, నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, తాటి మధు, ఓంకార్ రెడ్డి, దాదా ఖలందర్, వడ్డే భవాని, అయేషా, కంఠాదేవి, మహేశ్వరి, చరిత, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ అంబికా ఎమ్మెల్యే బండారు శ్రావణి

అనంతపురం జూలై 02 నవభూమి శింగనమలనియోజకవర్గంలోని గార్లదిన్నె గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు - గడప గడపకు కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి ఏడిసిసి చైర్మన్ చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు తో కలిసి పాల్గొనడం జరిగింది.ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించాం. ప్రతి ఇంటిలో వారికి లభించిన ప్రభుత్వ ప్రయోజనాలు ఏవో తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను మనస్ఫూర్తిగా విన్నాను. గ్రామస్థుల ప్రేమాభిమానాలకు, అందించిన ఘన స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతి తల్లికి వందనం అందేలా చేస్తున్న కార్యక్రమం, అన్ని రకాల పెన్షన్లు లబ్ధిదారులకు అందే విధంగా చేస్తున్న ఏర్పాట్లు, అన్నదాతల కోసం "అన్నదాత సుఖీభవ", బీసీల కోసం ప్రత్యేక చట్టాలు, మైనారిటీల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు గురించి వివరించాం. అలాగే, శుభ్రతపై ప్రజల్లో చైతన్యం పెంచుతూ %-% ప్లాస్టిక్ నిషేధం, ఆరోగ్యకరమైన జీవన శైలి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశం ఇచ్చాం. మన గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందేందుకు ఇదే సరైన దిశలో వేసిన తొలి అడుగని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.





# సుపరిపాలనలో తొలి అడుగు - గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



దెందులూరు జులై 2 నవభూమి: "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు స్వయంగా వివరిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారులి..ఈ సందర్భంగా దెందులూరు మండలంలోని పెరుగుగూడం, చల్ల చింతలపూడి, రామారావు గూడెం, ముప్పవరం గ్రామాల్లో పర్యటిస్తూ వైసిపి పాలనలో జరిగిన "విధ్వంసం నుంచి అటు రాష్ట్రం ఇటు దెందులూరు నియోజకవర్గం కోలుకొని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వికాసం వైపు పయనిస్తున్న అంశాలతో పాటు ప్రజలకు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ స్వయంగా వ్యవహరించడం జరిగింది

# సుపరిపాలనలో - తొలి అడుగు

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల - నవభూమి : కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గం పిట్టలవాని పాలెం మండలం మంతెనవారి పాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. గత 5 ఏళ్ల వైకాపా పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, మంతెనవారి పాలెం గ్రామ సర్పంచ్ వెంకటపతి రాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కనుమూరి సాంబమూర్తి రాజు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పదరబోయిన మోహన మురళి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో ఎస్సై రవీంద్ర వాహనాలు తనిఖీ

బాపట్ల - నవభూమి : కర్లపాలెం ఐలాండ్ సెంటర్ నందు ఎస్సై రవీంద్ర వాహనాలు తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనములు నడుపు ప్రతి ఒక్కరూ వాహన ధ్రువపత్రాలు లైసెన్సు తప్పనిసరి గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదని ఒకవేళ మైనర్లకు వాహనాలు నడిపినచో వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటరత్నం, దిలీప్ కుమార్ ఉన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 విజయవాడ
గురువారం
03, జులై,2025

## పీహెచ్‌సీలో భయం భయం



**బల్లికురవ. నవభూమి** ఒక వైపు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్రతి నెల పరిశుభ్రం చేయిస్తున్నామని చెబుతున్న క్షేత్ర స్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్దఎత్తున పిచ్చి మొక్కలు పెరిగిన అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో వైద్యం కోసం వచ్చే రోగులు దట్టంగా ఉన్న పిచ్చి చెట్లను చూసి భయాందోళన చెందుతున్నారు. వైద్యశాలలోనే ఇలా ఉంటే అంటువ్యాధులు ప్రబలవా అని వారు ప్రశ్నిస్తున్నారు.బల్లికురవ మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పారిశుధ్యం పడకేసింది. వైద్యశాల నలువైపులా పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో పాటు గోడలపైకి కూడా చెట్లు ఎగబాకాయి. దీంతో పీహెచ్‌సీలో దోమల బెడద కూడా అధికంగా ఉందని రోగులు వాపోతున్నారు. వైద్యశాల మాత్రం లోపల చాలా శుభ్రంగా ఉందని బయటకు వస్తే చూట్టుతా పనికి రాని పిచ్చి మొక్కలు చి ట్టడవిని తలపించేలా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. వైద్యశాల ఆవరణ మెత్తం పారిశుధ్య పనులు చేయించాలని లేకుంటే ముందు ముందు భారీ వర్షాలు పడితే వైద్యశాలకు వచ్చే రోగులకు అంటువ్యాధుల ముప్పు పొంచి ఉందని వారు అంటున్నారు. అధికారులు కూడా ప్రతి నెల ఒక గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తున్నామని చెబుతున్న ఎక్కడ అమలు కావడం లేదని ఫోటోలు తీసి పంపడమే కాని క్షేత్రస్థాయిలో ఎక్కడ సరిగా పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## సుపరిపాలనలో-తొలి అడుగు" కార్యక్రమంలో వేగేశన





**బాపట్ల** బాపట్ల పట్టణంలోని 9వ వార్డులో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన "సుపరిపాలనలో-తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేయబోతున్న మంచిని వివరించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ధార అశోక్, యూనిటీ ఇన్ ఛార్జ్ కొల్లూరి వెంకట్రావు , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో సుపరిపాలనలో-తొలి అడుగు





**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని 11వ వార్డులో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేయబోతున్న మంచిని వివరించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ చలగల రాజశేఖర బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ పుప్పాల శ్రీనివాసరావు, యూనిటీ ఇన్ ఛార్జ్ సూరగని శేఖర్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్జీవో హెూంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ఐడి కార్డులు పంపిణీ






**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని ఎన్జీవో హెూం లో భావపురి రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఉన్న రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ఐడి కార్డులు 15 లక్షల ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు లను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, భావపురి రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట కృష్ణమూర్తి (బొట్టు కృష్ణ) అదే వంశి అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# కథా నాయకుల కథ..పోలీసుల వ్యథ

- **నేడు హైకోర్టులో జి.పి. సమాధానం ఏంటీ?**
- **రచ్చబండపై కోర్టు ఊసులు**










**ఆదోని,జూల్కై2(నవభూమి ప్రతినిధి):** ఆదోని ఎంఎల్ఏ పార్థసారథి, తెలుగుదేశం నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మల మీద ధణాపురం సర్పంచ్ చంద్రశేకర్ ఇచ్చిన ఎస్.సీ. ఫిర్యాదును పోలీసులు రిజిస్టర్ చేయకపోవడంపై హైకోర్టు సీరియస్‌గా తీసుకున్న విషయం నవభూమి పాఠకులకు విదితమే. " హైకోర్టులో రిట్.. రేపటిలోగా ఫటాఫట్" అనే శీర్షికన నవభూమిలో వెలువడిన వార్త కథనంతో 'భూ'ప్రకంపనలు వచ్చాయి. సర్పంచ్ రిట్ పిటిషన్ మీద సమాధానం చెప్పడానికి గవర్నమెంటు ప్లీడర్‌కి హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసింది. మరి నేడు హైకోర్టులో జీ.పీ. ఏమని సమాధానం చెబుతారోనని రచ్చబండపై ఊహాల ఊసులు గుసగుసలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్ కలం నుండి జాలువారుతున్న విశ్లేషణ ఇది. సహజంగా ఎంఎల్ఏ లేదా తెలుగుదేశం నాయకులు మీద ఎవరయినా అట్రసిటీ కేసు నమోదు చేయమని ఫిర్యాదు చేస్తే పోలీసులు కాస్త ముందు వెనకా ఆలోచిస్తారు. ఇక్కడ కూడా ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్ ఇచ్చిన ఎస్.సీ. కేసునురిజిస్టర్ చేయకుండా పోలీసులు కాస్త అలసత్వం వహించారు. ఆయన ఎవరి మీద కేసు నమోదు చేయమంటున్నారు? ఆదోని ఎంఎల్ఏ పార్థసారథితో పాటు తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మ మీద! మరి పోలీసులు ఆలోచనలో పడరా? పైగా కూటమి ప్రభుత్వం. వత్తిళ్లు సహజం. ఐతే దళిత సంఘాల నిరసన వర్షం రోజూ కురుస్తోంది. రోజులు గడిచే కొద్ది నిరసనల వర్షం తగ్గుతుందిలే అనుకున్నారు కాబోలు పాపం పోలీసులు. అందుకే కేసు రిజిస్టర్ చేయకుండా నిర్లక్ష్యం వహించారు. నాయకుల పట్ల తమ భక్తిని చాటుకున్నారు. ఐతే డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. పట్టువదలని విక్రమార్కుడిలా ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ పోలీసుల మీద పిడుగు పడినట్టయింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ హరినాథ్ ఈ రిట్ పిటిషన్ మీద ఏం సమాధానం చెబుతారంటూ జీ.పి.(గవర్నమెంటు ప్లీడర్)ని నిలదీస్తూ రెండు రోజుల గడువు ఇచ్చారు సమాధానం చెప్పమని! ఈ రిట్ పిటీషన్‌లో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు మొదలుకొని కింది స్థాయి పోలీసు అధికారుల వరకు ప్రతివాదులుగా ఉన్నారు. మరి నేడు వారు గవర్నమెంట్ ప్లీడర్ ద్వారా హైకోర్టుకు ఏమని సమాధానం చెబుతారు? ఎంఎల్ఏ పార్థసారథి, తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మల మీద ఎస్.సీ. కేసు ఎందుకు రిజిస్టర్ చేయలేదో కారణం చెప్పాలి కదా? ఏమని చెప్పాలి? ఎంఎల్ఏ అని రిజిస్టర్ చేయలేదా? లేదా ఎంఎల్ఏ తప్పు చేయలేదని చెప్పాలా? కేసు రిజిస్టర్ చేయకముందే తప్పు చేయలేదని ఎలా చెబుతారు? ఒకవేళ తప్పు చేసివుంటేఎందుకు రిజిస్టర్ చేయలేదు? ఎవరైనా వచ్చి ఫలాన వ్యక్తి హత్య చేసినారాని ఫిర్యాదు చేస్తే అవతలి వ్యక్తి హత్యే చేయలేదంటారా? అనరు కదా? ముందు కేసు రిజిస్టర్ చేసి పరిశోధన చేసి అవతలి వ్యక్తి హత్య చేయలేదంటే సబబుగా ఉంటుంది. అలా కాకుండా ఎఫ్.ఐ.ఆరే ఇష్యూ చేయమంటే ఎలా? ఉదాహారణకు ఎవరయినా హైకోర్టులో రిట్ వేస్తారు. కాని సంబంధిత సెక్షన్ వారు నంబరు కూడా ఇవ్వమంటే ఎలా? న్యాయమూర్తి ఎదుట వచ్చి రిట్‌ను కొట్టేస్తే అది వేరే! ఇప్పుడు ఈ ఎస్.సీ. కేసుకు సంబంధించిన రిట్ పిటీషన్ కూడా అలాంటిదే. ఎందుకు రిజిస్టర్ చేయలేదో కనుక్కోమని గవర్నమెంటు ప్లీడర్‌ని హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ హరినాథ్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో గవర్నమెంటు ప్లీడర్ పోలీసు అధికారుల నుండి సమాధానం సేకరించి హైకోర్టుకు నేడు తెలపబోతున్నారు. ఇంతకూ ఎస్.సీ, కేసును రిజిస్టర్ చేయని పోలీసులు ఎవరు? ఎవరిని శిక్షించాలి? అందుకే పిటీషనర్ కూడా తెలివిగా ఫలానా పోలీసు అధికారులను శిక్షించమని రిట్‌లో ఎక్కడా కోరలేదు. ఎవరు తప్పు చేసి ఉంటే వారిని శిక్షించాలని కోరారు. సీఐడీకి బదిలీ చేయమంటున్నారు. ఎఫ్.ఐ.ఆర్. ఇష్యూ చేయమంటున్నారు. నెగ్లిజన్స్ ఆఫ్ డ్యూటీస్‌లో ఏది నెగ్లిజెన్స్ అన్న నిర్వచనం కూడా రిట్‌లో స్పష్టంగాపేర్కొన్నారు. ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ చేయకపోవడం నెగ్లిజెన్స్! నెగ్లిజెన్స్ కింద ఆరు నెలలు లేదా మరో ఆరు నెలలు జైలు శిక్ష పొడిగింపు!! మరి ఎవరిది నెగ్లిజెన్స్? స్టేషన్ హౌస్ ఆఫీసర్‌దా? లేదా సర్కిల్ ఇన్సపెక్టర్‌దా? డీఎస్పీదా? ఎవరిది నెగ్లిజెన్స్? ఇప్పుడు వాళ్లే తేల్చుకోవాల్సిన సమయమిది. ఇప్పుడు కేసు రిజిస్టర్ చేసినామని చెబుతారా?చేయలేదని చెబుతారా? చేయలేదంటే ఎందుకు చేయలేదని సమాధానం ఏమని చెబుతారు? అలా కాకుండా ఎంక్వయిరీ చేశాము.. ఎంఎల్ఏ సర్పంచ్‌ను ఏమీ అనలేదు అని సమాధానం చెబుతారా? అయితే అట్రాసిటీ చట్టంసెక్షన్ 18(ఏ)లో ఏముంది? ఎంక్వయిరీ చేయకుండా.. ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండానే కేసు రిజిస్టర్ చేసి ఎఫ్.ఐ.ఆర్. ఇష్యూ చేయమని ఉంది. మరెందుకు ఇష్యూ చేయలేదు? మరి ఏమని చెబుతారు పోలీసులు! కేసులో ఇరుక్కుంటారా? గతంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన పక్కీరప్ప మీద ఒక కానిస్టేబుల్ ఫిర్యాదు చేస్తే ఆయన మీద ఎస్.సీ. కేసు బుక్ చేశారు. అదే విధంగా జిల్లా ఎస్పీగా పనిచేసిన శ్రీకాంత్ కూడా ఐపీఎస్ అధికారిసౌమ్యమిశ్రా మీద ఫిర్యాదు చేస్తే ఆమె మీద కూడా ఎస్.సీ. కేసు రిజిస్టర్ చేశారు. తర్వాత హైకోర్టు వారిద్దరి మీద కేసులు కొట్టేసింది. అది వేరే విషయంఎస్.సీ. కేసులు గనుక వారిద్దరి మీద ఎఫ్.ఐ.ఆర్.లు ఇష్యూ చేసారు కదా? ఇక్కడ కూడా అదే జరగాలి కదా? మరి వారి కంటే ఎక్కువ వాళ్ళు? ఇక్కడ కూడా సర్పంచ్ చెబుతున్నది నిజమా? లేదా ఎంఎల్ఏ చెబుతున్నది నిజమా? అన్నది కాదు ఇక్కడ సమస్య. కేసు రిజిస్టర్ చేసి ఎఫ్.ఐ.ఆర్. ఎందుకు ఇష్యూ చేయలేదన్నదే సమస్య. వాద ప్రతివాదనల తర్వాత ఈ కేసులో మెరిట్ లేకుంటే హైకోర్టు కేసును కొట్టేయవచ్చు. కాని కేసునే రిజిస్టర్ చేయకపోవడమేపోలీసులు చేసిన తప్పిదం. కేసులో నిజం లేకపోతే కొట్టేయ్..ఉంటే చార్జ్‌షీట్‌వేయ్.. ఇదే కదా పోలీసుల బాధ్యత! అంతే గాని కేసే బుక్ చేయమంటే సంథింగ్ నాన్‌సెన్స్ కాదా? ఈ నేపథ్యంలో సమాధానం చెప్పేందుకు మరింత గడువు కావాలని గవర్నమెంటు ప్లీడర్ న్యాయమూర్తిని కోరుతారా? ఒకవేళ కోరినా ముందు ఎస్.సీ. కేసు రిజిస్టర్ చేయమని ఆదేశించి సమాధానం చెప్పడానికి మరింత గడువు ఇస్తారా? కొన్ని గంటల పాటు వేచి చూద్దాం. ఏం జరుగుతోందో మరి! ఏది ఏమయినా ఎంఎల్ఏ పాలిట ఈ కేసు గుదిబండగా మారితే ప్రజలకు మాత్రం ఉత్కంఠ రేపుతోంది.

# సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సూర్య ఘర్ పథకం, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. నిబంధనల ప్రకారం కాకుండా చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైనది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. తడి, పొడి చెత్త విభజించడం ప్రతి ఇంటి వద్ద నుంచే జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూమిలో కుళ్లిపోయే చెత్తను వేరుగా, గాజు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఏర్పాటు చేసే వివిధ ప్రగతి పనులకు మరియు పరిశ్రమలకు

# భూ సేకరణ వేగవంతం చేయాలి



**అనంతపురం, జులై 02 : నవభూమి** జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రగతి పనులకు మరియు పరిశ్రమలకు అవసరమగు భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్,ఈ సర్వే,ఆధార్ సీడింగ్,అడంగల్ కరప్షన్,ఆర్ ఓ ఆర్,వెబ్ ల్యాండ్, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల పరిశ్రమలకు మరియు వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనులు చేయించాలని, పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండలతహసీల్దారులు,సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి వెళ్లాలి పరిశీలించినట్లు క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు ఉండాలన్నారు, సర్వే ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి పీజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి అందుకు సంబంధించిన ఆధారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అర్జీదారుల అందజేసిన అర్జీలకు సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్ ని గడువు లోగా పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. నాణ్యతతో రీ సర్వే పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజీఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తదితరులు పాల్గొన్నారు.



## మాడుగులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**మాడుగుల జులై 3 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సుపరిపాలన లో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన గురించి , కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి పుప్పాల రమేష్ , యూనిట్ ఇన్చార్జి లెక్కల కాశిబాబు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మరువాడ ఈశ్వర రావు , బూత్ కన్వీనర్లు , కో కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొలి అడుగులులో ఇంటింటా అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం .జులై2(.నవభూమిప్రతినిధి.)** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామంలో. బుధవారం అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ మై టిడిపి యాప్ లో సమస్యలను బూత్, క్లస్టర్ ఇంచార్జ్ కన్వీనర్ లతో ఆయన నమోదు చేయించారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మాజీ జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ ఎంపీపీ ఈశ్వరరావు, దంతులూరి వాసురాజు, పోలిశెట్టి జయప్రకాష్, రాజులపూడి భీముడు, కామనరాజు, కాట్రు కృష్ణ, మందా గెద్దయ్య మరియు క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు, నాయకులు నాయకు రాళ్లు పాల్గొన్నారు.




